అంధ్ర రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు కృషి శ్లాఘనీయం

- ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు -

విశాలాంధ్ర - తిరుపతి: ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఎనలేని కృషి చేశారని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ - మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం సిఎండి సంతోష రావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి, అమరజీవిగా ప్రజల హృదయాల్లో స్థానాన్ని సంపాదించారని కొనియాడారు. అయన దీక్ష ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందని వివరించారు. ఆయన గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, అనేక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని భావితరాలకు ఆదర్శవంతంగా నిలిచారని కొనియాడారు. సంస్థ ఉద్యోగులందరూ అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో సంస్థ అభివృద్ధికి పాటుపడాలని, జాతీయ స్థాయిలో సంస్థ అత్యున్నత శిఖరాలను అధిరోహించేందుకు కృషి చేయాలని సూచించారు. డైరెక్టర్ (టెక్నికల్, హెచ్ ఆర్ డి) ఎన్ వి‌ఎస్ సుబ్బరాజు, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ఐటి) కె. శివప్రసాద రెడ్డిలు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా అహింస, సత్యము, హరిజనోద్ధరణ కోసం అహర్నిశలూ కృషి చేశారని కొనియాడారు. 1946లో నెల్లూరు మూలపేట లోని వేణుగోపాల స్వామి ఆలయంలో హరిజనుల ప్రవేశం కోసం ఆయన నిరాహార దీక్షను చేపట్టి, తద్వారా హరిజనులకు ఆలయ ప్రవేశం కల్పించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ఫైనాన్స్) వి.ఎన్. బాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, వై. లక్ష్మీన రసయ్య, కె. విజయ కుమార్ రెడ్డి, కె. గురవయ్య, జాయింట్ సెక్రటరీ ఎ. రాధా జయశ్రీ, జనరల్ మేనేజర్లుఆదిశేషయ్య,సురేంద్రరావు,సత్యనారాయణ,శారద,చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీబీసీకి రూ 11 లక్షల విరాళం

విశాలాంధ్ర - తిరుపతి : మహారాష్ట్ర కు చెందిన సునీత లఖన్ కుమార్ అగర్వాల్ గురువారం ఎస్వీబీసీ ట్రస్ట్ కు రూ 11 లక్షలు విరాళం అందించారు. ఎస్వీబీసీ కార్యాలయంలో చైర్మన్ శ్రీ సాయికృష్ణ యాచెంద్ర, సిఈవో శ్రీ షణ్ముఖ్ కుమార్ కు దాత ప్రతినిధులు శ్రీ రాఘవేంద్ర, శ్రీ బాలసుదర్శన్ రెడ్డి ఈ మేరకు డిడి అందజేశారు.

జిల్లాకు వర్ష సూచన నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి : జేసి

విశాలాంధ్ర- తిరుపతి : మార్చి 16 వ తేది నుంచి 20వ తేది వరకు జిల్లాకు వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ముఖ్యంగా వరి పండించే రైతులు అవసరమైన జాగ్రత్తలు తీసుకొని పంటను కాపాడు కోవాలని రైతాంగానికి జిల్లా జాయింట్ కలెక్టర్ డి. కె బాలాజి తెలిపారు. అంతే కాకుండా, వరి పంట కోతకు సిద్ధంగా ఉన్నట్లయితే అటువంటి రైతులు పంట కోతను ఈనెల 20వ తేదీ వరకు వాయిదా వేసుకోవాలని సూచించారు. పంట కోత పూర్తి అయి ఉంటే నూర్పిడి చేయని రైతులు కోసిన పంటను కుప్పగా వేసి తడవకుండా టార్పాలిన్ పట్టలతో కప్పి ఉంచాలని, కుప్ప చుట్టూ కాలువలా ఏర్పాటు చేసి మట్టిని కుప్ప వైపు గట్టుగా వేసి వర్షపు నీరు లోపలకి పోకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. పంట పొలంలో అధికంగా వర్షపు నీరు నిల్వ వుండకుండా పొలం గట్లను తెంచి ఉంచాలన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న మరియు వాలిపోయి వున్న వరి పైరు, వర్షాల వల్ల వరి విత్తనాలు మొలకెత్తకుండా 5శాతం ఉప్పు ద్రావణం (50 గ్రా ఉప్పు ఒక లీటర్ నీటికి) పిచికారి చేసుకోవాలని తెలిపారు. వర్షం ఆగిపోయిన తర్వాత గాలిలో తేమ శాతం అధికంగా ఉంటుందని, కావున చిరుపొట్టు దశ నుంచి గింజ గట్టి పడే దశ వరకు వున్న వరి పైరుకు తెగుళ్ళు సోకే అవకాశం ఉన్నందు వలన 2 గ్రాముల బావిస్టిన్ కి ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని తెలిపారు.

శ్రీరామ్ చిన్నబాబు జన్మదిన వేడుకలు నిర్వహించిన తెలుగు యువత

విశాలాంధ్ర - వెంకటగిరి : తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్న బాబు జన్మదిన సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు శ్రీ గెరిటి చెంచయ్య యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధర్ మరియు రూరల్ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి పాల్గొనడం జరిగిందిలి అదేవిధంగా ఈ కార్యక్రమం తిరుపతి పార్లమెంట్ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టేపు చలపతి , నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ తెలుగు యువత అధికార ప్రతినిది తాళ్లూరు వెంకట రత్నంరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిల్లు సిసింద్రీ యాదవ్,పట్టణ తెలుగు యువత అధ్యక్షులు సుబ్బు యాదవ్, రూరల్ తెలుగు యువత అధ్యక్షులు పిఎం శివ నారాయణ,పట్టణ కోఆర్డినేటర్ షేక్ గౌస్ బాషా, పట్టణ సెల్ ప్రధాన కార్యదర్శి కయ్యూరు కిరణ్, తెలుగు యువత పట్టణ కార్యదర్శి శశిధర్ రెడ్డి, 4వ వార్డు అధ్యక్షులు వెంకట మునిగారు, వార్డు ప్రధాన కార్యదర్శి జింక బాల సుబ్రహ్మణ్యం , 6వ వార్డు నాయకులు నూకల శివ 2వ వార్డు సత్తల గిరిప్రసాద్ చింతగుంట కాలే నాగార్జున , 24వ వార్డు ముని కుమార్, మరియు తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలు గురువారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం సన్నిధివీధిలో గల శ్రీకాళహస్తీశ్వర ఆర్య వాసవీ నిత్యాన్న సత్రంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన త్యాగాన్ని నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీజే చంద్రయ్యశెట్టి, పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐతా మురళీకృష్ణ, ఎంజే స్వరూప్, చీదేళ్ల లోకేశ్వరరావు, కొండా సతీష్, విజనపల్లి చంద్రశేఖర్, పి.తులసీ కృష్ణ, ఎస్ వీ వెంకటరత్నం, ముచ్చేలి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు హైవేలో టిప్పర్ బోల్తా గ్యాస్ పైపు డామేజ్

డ్రైవర్ తప్ప దాగి టిప్పర్ నడుపుట వలన ఈ సంఘటన...

విశాలాంధ్ర పుత్తూరు టౌన్ : పుత్తూరు లోని భవాని నగర్ హైవే నందు, డ్రైవర్ ఫుల్లుగా తప్ప తాగి, టిప్పర్ నడుపుట వలన అదుపుతప్పి బోర్లా పడింది.రోడ్డుకి ఇరుపక్కల ఎవరు లేకపోవడం వలన ప్రమాదం తప్పినది. డ్రైవర్ తాగిన మైకం ఇంకా తగ్గలేదు. ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇకపోతే కోత వేటు దూరములోనే మోటార్ వెహికల్ అధికారి కార్యాలయము ఉన్నది. ఉన్నత శాఖ అధికారులు ఎక్కడపడితే అక్కడ తనిఖీలు నిర్వహించేవారు ఇప్పుడు ఆ ధ్యాసే లేక తన సొంత పనులకు పరిమితం అవుతున్నారని స్థానికులు వాపోతున్నారు ఇప్పటికైనా స్పందించి ప్రతి వాహనాన్ని కార్డులు రికార్డులు ఉన్నాయా లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఉందా లేదా అన్ని క్లుప్తంగా తనిఖీలు నిర్వహించాలని స్థానికులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

జిల్లా స్థాయి అవార్డుకు ఎంపికైన గంగమాంబాపురం పాఠశాల

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఆన్లైన్ ద్వారా నిర్వహించి ప్రదర్శనంలో మండలంలోని గంగమాంబాపురం ఉన్నత పాఠశాల జిల్లా స్థాయి అవార్డుకు ఎంపికైందని ఆ పాఠశాల హెచ్ఎం కేశవులు తెలిపారు. గురువారం అధునాతన సైనిక విధానంపై ఎగ్జిబిషన్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి జ్ఞాన సాయి, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు గుణశేఖర్లను హెచ్ఎం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021-22 సంవత్సరానికి జిల్లా స్థాయిలో ఆన్లై ద్వారా నిర్వహించిన ఎగ్జిబిషన్ ఇన్స్పైర్ అవార్డుకు తమ పాఠశాల విద్యార్థి ఎంపికై రాష్ట్ర స్థాయిలో జరిగే ఎగ్జిబిషన్కు చేరుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి జ్ఞాన సాయిని ఆదర్శంగా తీసుకుని ఎగ్జిబిషన్లలో ప్రతిభ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరత్నం, దేవదాసు, ప్రకాష్, శ్రీరాములు, విశ్వనాథ్. ఆనంద్, బాబు, గుణశేఖర్, గుణవతిలోకనాథం నాయుడు పలువురు పాల్గొన్నారు.

రీ సర్వే, గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి
- ఎండల తీవ్రత అధికంగా ఉంటున్న నేపథ్యంలో త్రాగునీటి కొరత రాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ఉపాధి హామీ కూలీల హాజరు, పని దినాలు పెరగాలి
- 4.0 కింద యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలి : కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లాలలో రీసర్వే వేగవంతం చేయాలని, జాతీయ రహదారుల భూసేకరణ, గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని, ఎండా కాలం నేపథ్యంలో త్రాగు నీటి సమస్యలు ఎదురు కాకుండా చేపట్టాల్సిన చర్యలపై గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు జే సి లతో అమరావతి నుండి సమీక్షించి పలు సూచనలు చేయగా తిరుపతి జిల్లా నుండి కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి గారు జేసి డి కే బాలాజీ మరియు సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి హాజరయ్యారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమై జిల్లాలో చేపడుతున్న భూహక్కు భూ రక్ష రీసర్వే లో గ్రౌండ్ వ్యాలిడేషన్, గ్రౌండ్ ట్రూతింగ్ స్టోన్ ప్లాంటేషన్ ను వేగవంతం చేయాలనీ, ఎల్ పిఎం ఆధారిత రీ సర్వే వివరాలను ఆన్లైన్ లో అప్లోడ్, వెబ్ లాండ్ 2.0 లో రీ సర్వే గ్రామాల భూముల వివరాలను వారం లోపు నమోదు చెయ్యాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు రాష్ట్రంలో ఎండలు తీవ్రత ఎక్కువ ఉండే అవకాశాలు ఉన్నందున జిల్లాలోని ప్రజలు మధ్యాహ్నం 12 గం. నుండి సాయంత్రం 3 గం. వరకు అత్యవసరం ఉంటేనే బయటకు రావాలని సూచించారు. వైద్య శాఖ పిహెచ్ సి స్థాయిలో అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఓ ఆర్ ఎస్ శ్యాచెట్ లు తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలి అని, అన్ని పాఠశాలల్లో, విద్యాలయాల్లో తగినంత త్రాగు నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఈ ఎండా కాలంలో త్రాగు నీటి సమస్య ఎదురుకాకుండా ముందుగానే గ్రామీణ నీటి సరఫరా శాఖ, మునిసిపల్ కమీషనర్లు ప్రణాళికలు తయారు చేసి అమలు చేసేలా ఉండాలని తెలిపారు. జాతీయ రహదారుల విస్తరణ కు సంబధించిన అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు. పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా అన్ని లేఔట్ లలో త్రాగు నీటి కొళాయిలు ఏర్పాటు, విద్యుత్తు కనెక్షన్స్, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాటుతో లబ్ధిదారులు ఇంటిలో చేరేలా ఉండాలని అన్నారు. ఇంటి నిర్మాణాలకు ఎస్. హెచ్. జి. ల ద్వారా అదనపు రుణం లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మిద్దె పై కప్పు స్థాయి, స్లాబ్ మట్టం పడిన స్థాయిలో ఉన్న ఇళ్లను పూర్తి చేసేలా రోజువారీగా 200 ఇల్లు పూర్తి అయ్యేలా లక్ష్యం నిర్దేశించుకుని ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని, వివిధ స్థాయిల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్ళు స్టేజి మార్పులో రోజు వారీ పురోగతి ఉండాలని సూచించారు. అమృత్ పథకం లో భాగంగా జల్ జీవన్ మిషన్ ద్వారా నీటి కొలాయిల ద్వారా త్రాగు నీరు సరఫరా అందించేలా ఉండాలని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద కూలీల హాజరు, పని దినాలు పెంచాలని సూచించారు. అమృత్ సరోవర్ కింద చెరువుల అభివృద్ధి పనులలో పురోగతి ఉండాలని ఉన్నత స్థాయిలో ప్రధానమంత్రి ప్రగతి సమావేశంలో సమీక్షిస్తున్నారని అన్నారు.ప్రభుత్వ ప్రాధాన్యతా భవననాలైన సచివాలయ భవనాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, ఆర్బికేల నిర్మాణాలలో పురోగతి ఉండాలని, సిమెంట్ ఎంత మేరకు అవసరం ఉందని ముందుగా అంచనా వేసుకుని ఆర్డర్, బిల్లుల అప్లోడ్ ఎప్పటికప్పుడు ఉండాలని సూచించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం, సంపద కేంద్రాలు సక్రమంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద వివిధ ఏజెన్సీల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి, స్కిల్ హబ్, స్కిల్ కాలేజీల ద్వారా విద్యార్థులకు స్వయం ఉపాధి, మంచి కంపెనీలలో ఉపాధి అవకాశాల కల్పన దిశలో పురోగతి ఉండాలని అన్నారు. ప్రధానమంత్రి కుశల్ వికాస్ యోజన (%ూవీఖవ్%) 4.0 కింద జిల్లా లక్ష్యం గా 1920 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మ సహకారంతో మండలాల వారీగా/ పట్టణాలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని ఏప్రిల్ మొదటి వారం నుండి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డీ వెంకటేశ్వర్లు, డ్వామా పి డి శ్రీనివాస ప్రసాద్, జిల్లా సర్వే అధికారి జయరాజ్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి శంకర్ నారాయణ, పి డి మెప్మా రాధమ్మ, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్యాం మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి చేసిన బడ్జెట్

విశాలాంధ్ర - తిరుపతి : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి చేసిన బడ్జెట్ గా తెలుస్తుంది ఈ బడ్జెట్లో వాస్తవంగా కేటాయించిన కేటాయింపులకు ఖర్చు పెట్టే కేటాయింపులకు చాలా వ్యత్యాసం గత బడ్జెట్లో కనపడింది కొన్ని కేటాయింపులలో 60 శాతం నిధులుగా నిధులు కూడా ఖర్చు చేయని పరిస్థితి గత బడ్జెట్లో మనం చూశాం. ఈసారి బడ్జెట్లో చూపిన విధంగా రాబోవు సంవత్సరంలో ఎక్కడా ఖర్చు పెట్టే పరిస్థితులు లేవు వాస్తవాన్ని చూస్తే ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుంది మీరు తెచ్చిన అప్పులు రాబోవు తరాలపై భారీగా అప్పుల ఊబిలో ఈ రాష్ట్రం కూరుకుపోయి ఆర్థిక ఎమర్జెన్సీ విధించే పరిస్థితులు నెలకొంటాయని తెలియ జేయుచున్నాము అదేవిధంగా బలహీనవర్గాల వారికి ఈ బడ్జెట్లో చూపిన కేటాయింపులు ఆశించిన స్థాయిలో లేవు గతంలో కూడా బలహీనవర్గాలకి కేటాయింపులు భారీగా చూపించి వాటిని దారి మళ్ళీ మించిన విధానం మనం చూసాం కాబట్టి ఈ బడ్జెట్ వల్ల రాష్ట్ర ప్రజలకు వనగూడింది ఏమీ లేదు వాస్తవాలనే అద్దం పట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన జరగాలే కానీ ప్రజల్ని మభ్య పెట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన జరగకూడదు అనే సత్యాన్ని పక్కన పెట్టింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా విషయానికొస్తే ఎక్కడ కూడా గతంలో రాష్ట్ర ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చే దిశగా ఈ బడ్జెట్ లేదు పారిశ్రామిక రంగంగా అభివృద్ధి సాధించే ఏ ఒక్క కేటాయింపు కూడా సరిగా జరగలేదు కనీసం యువతకు ఆర్థిక వనరులు కేటాయించి ఉద్యోగాల కల్పన గాని స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి గాని లేదా ఉద్యోగాలు సంబంధించి ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ సంబంధించి గాని ఎలాంటి నిధులు కేటాయింపులు జరగలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి నిధుల కేటాయింపు వారి కార్పొరేషన్ కు సమృద్ధిగా నిధులు కేటాయించి బలోపేతం చేసే చర్యలు ఏ ఒక్కటి కూడా ఈ బడ్జెట్లో కాన రాలేదు రైతులకు సంబంధించి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చే దిశగా బడ్జెట్లో కేటాయింపులు జరపలేదని తెలియజేయుచున్నాము నాలుగు సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టి న బడ్జెట్ల వలన వ్యాపారస్తులు గాని ఉద్యోగస్తులు గాని స్వయం సమృద్ధి కి సంబంధించి గాని రైతులకు గాని ఎవ్వరికి ఎలాంటి ఉపయోగం లేదు రోజువారి అప్పులు తెచ్చుకొని ప్రభుత్వాన్ని నడుపుతున్న చరిత్ర జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సొంతమని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాము ఆంధ్రప్రదేశ్ను నట్టేట ముంచే బడ్జెట్ గా ఈ బడ్జెట్ చరిత్రలో నిలిచిపోతుంది రాష్ట్ర ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగులకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో నెలకొన్నాయి అంటే ఈ రాష్ట్రం ఆర్థికంగా ఎటువైపు పయనిస్తూ ఉందో అందరికీ ఇట్టే అర్థమవుతుంది .

నేచురోపతి మెడిసిన్ ఇన్నోవేటర్ 'హీలింగ్ హస్త' ఎదుగుదలకు అపార అవకాశాలు

విశాలాంధ్ర -వెంకటగిరి: దేశంలోనే పేరుగాంచిన ప్రముఖ న్యాచురోపతి వైద్యులు డాక్టర్ బొలి గల మస్తాన్ యాదవ్ గురువారం వెంకటగిరిలోనే తన ట్రస్ట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత విజయవంతమైన 'మై డాక్టర్ నొప్పి నివారణ నూనె' ఆవిష్కర్త ఇతర ఉత్పత్తులను దేశవ్యాప్తంగా విస్తరించడంపై దృష్టి ఐదేళ్లలో హీలింగ్ హస్త ఆదాయం 250 కోట్ల నుంచి 300 కోట్ల వరకు చేరుకుంటుందని ఐఎస్‌బీ సెంటర్ ఫర్ బిజినెస్ మార్కెట్స్ నివేదిక: వేగంగా అభివృద్ధి చెందుతున్న, ప్రముఖ ప్రకృతి వైద్య క్లినిక్, రిటైల్ నేచురల్ ఆరోగ్య సంబంధిత ఉత్పత్తుల తయారీ సంస్థ 'హీలింగ్ హస్త హెర్బల్ కాన్సెప్ట్స్' వ్యాపార ప్రణాళికతో కూడిన ఒక నివేదికను ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లోని సెంటర్ ఫర్ బిజినెస్ మార్కెట్స్ బుధవారం విడుదల చేసింది. హీలింగ్ హస్త రిటైల్ ఆరోగ్య ఉత్పత్తుల విభాగం వచ్చే ఐదేళ్లలో 10 రెట్లు పెరుగుతుందని, 2027-2028 నాటికి 2.5 కోట్ల డాలర్ల ఆదా యాన్ని చేరుకుంటుందని ఈ నివేదికలో అంచనా వేశారు.అత్యంత విజయవంతమైన మై డాక్టర్ నొప్పి నివారణ నూనె ఆవిష్కర్త అయిన హీలింగ్ హస్త మరింత వృద్ధి చెందడానికి దాని మిగిలిన ఉత్పత్తులు తోడ్పడతాయి.

అమరజీవికి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - వెంకటగిరి: 9వ బెటాలియన్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కమాండెంట్ ప్రకాష్ ముఖ్యఅతిథిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష గురించి ఆయన చేసిన త్యాగాల గురించి మాట్లాడారు. ఆయన ఆమ రణ నిరాహార దీక్ష వల్లే ఆంధ్ర రాష్ట్రాన్ని ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి విభజించారని చేశారని నిర్వహించారు దేశంలోనే మొదటిసారిగా భాషా ప్రయత్నంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని ఆయన ఆశయాలకు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలని తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మెన్ అండ్ ఆఫీసర్స్ అందరూ పాల్గొన్నారు.

సిఐ దశరథరామారావు ఆద్వర్యంలో పోలీసు బందోబస్తు

విశాలాంధ్ర-చిల్లకూరు: ముత్యాలమ్మ జాతరలో బుధవారం డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి సూచనలతో, సిఐ దశరథరామారావు తమ సిబ్బంది తో కలసి ఎస్ఐ బి. గోపాల్ సహకారంతో , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

ఆంధ్రుల కొసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి.

తెలుగు వారి గుండె చప్పుడు పొట్టి శ్రీరాములు ఆయన త్యాగాలను ఎప్పుడు స్మరించుకోవాలి

- జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : గురువారం పొట్టి శ్రీరాములు జయంతి నీ పురస్కరించుకొని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీ రాములు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీ పొట్టి శ్రీరాములు జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం కావాలని ఆయన చేసిన త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని, పొట్టి శ్రీ రాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటుందని, సమాజం కోసం జన్మించిన వారిలో పొట్టి శ్రీరాములు అగ్రగణ్యుడని, తెలుగు రాష్ట్రాల్లో పేరు సంపాదించిన మహోన్నత వ్యక్తని, తెలుగు వారి గుండె చప్పుడు శ్రీ పొట్టి శ్రీరాములని తెలిపారు.మన అందరికి తెలుసు మొట్టమొదటి భాష ప్రయుక్త రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ తోనే ఏర్పడినందుకు అందుకు కారణం అయినటువంటి అమరజీవి పొట్టి శ్రీరాములు అలాగే ఈ ఉద్యమంలో పాల్గొన్న ఎందరో మహానీయులను స్మరించుకుంటూ ఈ రోజు మనం అందరం ఈ అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ఒక రాష్ట్రం ఏర్పడ్డం వెనుక ఆ తరువాత రాష్ట్రాన్ని అభివృద్ధి పదములో తీసుకెళ్లడానికి కృషి చేసిన టువంటి ఎందరో మహానీయులను కూడా స్మరించుకోవాలి. వారి త్యాగ ఫలాలు మనకు, మన భావి తరాలకు తప్పకుండా అందజేయడంలో పోలీస్ వారి పాత్ర కూడా ఎంతో ఉంది. మనం సక్రమంగా పనిచేస్తూ రాజ్యాంగ బద్ధంగా ఈ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని అందుకే ప్రతి ఒక్కరు ఎల్లవేళలా సంసిద్ధంగా ఉండాలన్నారు.సత్యాగ్రహంతో ఆంధ్రుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని, ప్రతి తెలుగు వారు గుర్తు పెట్టుకోవాలని, సమాజం కోసం, ప్రజల కోసం చేసే మంచి పని చిరస్థాయిగా నిలిచిపోతుందని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్. అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి లు అడ్మిన్ వెంకటరావు ఏ.ఆర్ లక్ష్మీ నారాయణ రెడ్డి డి.యస్.పి లు వేణుగోపాల్, ఎ.ఆర్ నందకిషోర్, ఎ.ఆర్ రవీంద్ర రెడ్డి, యస్.బి సి.ఐ రామకృష్ణ ఆచారి, ఆర్ఐ చంద్రశేఖర్, సి.ఐ లు కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు ప్రజల ఆరాధ్యనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు

: టీటీడీ జేఈవో సదా భార్గవి

విశాలాంధ్ర - తిరుపతి : తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని టీటీడీ జేఈవో సదా భార్గవి కొనియాడారు. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఈవో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు టీటీడీ మొదటిసారిగా శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. తెలుగు భాషకున్న ప్రాముఖ్యత, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో కలిగే లాభాలను దృష్టిలో ఉంచుకుని ఆయన అహింసా పద్ధతిలో పోరాటాన్ని కొనసాగించారని తెలిపారు. గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో పాటు పడ్డారని చెప్పారు. ఇతరుల కోసం తమ జీవితాన్ని ఫణంగా పెట్టి పోరాడేవాడే నాయకుడిగా నిలుస్తాడన్నారు.శ్రీ పొట్టి శ్రీరాములు ఇందుకు నిదర్శనమని అన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం ఎంతవరకైనా వెళ్లాలన్న ఆయన దృఢ సంకల్పం ఎంతో గొప్పదన్నారు. ఉపన్యాసకులుగా విచ్చేసిన తిరుపతికి చెందిన డా. మన్నవ గంగాధరప్రసాద్ మాట్లాడుతూ చెన్నైలో పుట్టి పెరిగిన శ్రీ పొట్టి శ్రీరాములు ముంబైలో రైల్వే ఉద్యోగం చేశారని చెప్పారు. ఆ తర్వాత గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై సబర్మతి ఆశ్రమానికి వెళ్లారని చెప్పారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. గాంధీజీ స్ఫూర్తితో హరిజనులకు ఆలయ ప్రవేశం చేయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గాంధీ స్మారక నిధి సంచాలకులుగా మద్రాస్ రాష్ట్రమంతా పర్యటించేవారని, తద్వారా ఆయనకు ప్రజా సమస్యలు తెలిసేవని చెప్పారు. చెన్నై రాయపేట రోడ్డులో గల శ్రీ బులుసు సాంబమూర్తి నివాసంలో నిరాహార దీక్ష ప్రారంభించారని, ఎంతో పట్టుదలతో దీక్షను కొనసాగించి చివరకు ప్రాణత్యాగం చేశారని వివరించారు. చెన్నైలోని శ్రీ పొట్టి శ్రీరాములు స్మారక మందిరంతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా శ్రీ గంగాధర ప్రసాద్ గుర్తు చేశారు. అనంతరం పలువురు టీటీడీ ఉద్యోగులు ప్రసంగించారు. ముందుగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అతిథులు పుష్పాంజలి ఘటించారు. సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో స్నేహలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు ఎఫ్ఏసిఏవో రవి ప్రసాదు, డెప్యూటీ ఈఓ గోవిందరాజన్, డిఈవో భాస్కర్ రెడ్డి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డా. ఆకెళ్ల విభీషణశర్మ, టీటీడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

సిపాయి భరోసా ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి: ఏర్పేడు మండలంలోని పాతవీరాపురం గ్రామంలోమహిళల జననాంగాల ఆరోగ్యం కాపాడేందుకు కుటుంబంలో, సంపాదనపరుడు మరణించిన కుటుంబాలకు, విద్యార్థి విద్యార్థు నులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతల కు సిపాయి భరోసా పథకాన్ని సిపాయి ఫౌండేషన్ చైర్మన్ చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అండగా ఉంటానని ప్రకటించారు. గురువారం నాడు ఏర్పేడు మండలంలోని పాత వీరాపురం గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన మధురాంతకం ముని కృష్ణారెడ్డి కర్మ క్రియలు దినంగా ఈ కార్యక్రమాన్ని మొట్టమొదట ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంవత్సరానికి సరిపడే ఆహార దినుసులను ముని కృష్ణారెడ్డి కోడలైన మునెమ్మకి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం చేతుల మీదగా అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అనాథలకు మృతుడి కుటు ంబీకులకు కుటుంబంలో సంపాదనాపరుడు పక్షవాతంలాంటి జబ్బుల వల్ల పడకకే పరిమితమైన కుటుంబాలకు అండగా ఉండేందుకోసం సంవత్సరానికి సరిపడే 35 రకాల ఆహార దినుసులను అందించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. ఈ పథకం సిపాయి ఫౌండేషన్ ద్వారా చేయనున్నట్టు వెల్లడించారు అలాగే గర్భవతులకు బాలింతలకు అవసరమైనటువంటి పోసక దినుసులను అందించనున్నట్టు అంతేకాకుండా మహిళలకు గర్భాశయ వ్యాధులు, క్యాన్సర్లు రాకుండా ఉండడం కోసం సానిటరీ నాప్కిన్స్ కూడా ఈ కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రాథమిక విద్య నుంచి జూనియర్ విద్య వరకు ప్రతిభ కనబరిచిన ప్రతిభావంతులైన విద్యార్థి విద్యార్థునులకు ఉచిత పుస్తకాలను పంపిణీ చేయుటకు ప్రణాళికను సిద్ధం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని దశలవారీగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు విస్తరింప చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల మాజీ జడ్పిటిసి ముని రంగారెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

విశాలాంధ్ర –చిత్తూరు: చిత్తూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు పొట్టి శ్రీరాములు 122 వ జయంతి సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషిచేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా చిత్తూరు జిల్లా ఎస్పీ రి శాంత్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం లో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఎస్పీ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రత్యేక రాష్ట్రం సాదించాలని 56 రోజుల నిరాహారదీక్ష చేసి తన తుది శ్వాసను విడిచి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకున్న మహా పురుషుడు పొట్టి శ్రీరాములు గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సబర్మతి ఆశ్రమంలో చేరి ఆయన అనుయాయిగా ఉన్నారు. ఉప్పు సత్యాగ్రహంలో మరియు క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల అనేక సార్లు జైలుశిక్షను కూడా అనుభవించారు. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్ధతలు మూర్తీభవించిన స్వరూపమే శ్రీరాములు గారని సత్యాన్ని అహింసను ఆరాధించే ప్రేమమూర్తి అని ప్రశంసించారు. మనమందరం శ్రీ పొట్టి శ్రీరాములు గారిని స్ఫూర్తిగా తీసుకుని లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఏ.ఎస్.పి శ్రీ లక్ష్మి , ఇతర పోలీసు అధికారులు మధు, డిపిఓ ఏ.ఓ. కె.ఎం.వి. మోహన్ రావు, ఏ.ఏ.ఓ. దస్తగిరి మరియు సిబ్బంది పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలను సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

మూడు దశాబ్దాల ప్రోత్సాహం మరవలేనిది

విశాలాంధ్ర - వి. కోట : మూడు దశాబ్దాల పాటు మా సిద్ధార్థ పాఠశాలను ప్రోత్సాహించిన తల్లిదండ్రులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం తో పాఠశాల ప్రారంభించి ముప్పై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల యాజమాన్యం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1992 లో ట్యుటోరియల్ ద్వారా 60 మందితో ప్రారంభించి క్రమేణా 500 మంది విద్యార్థులతో ప్రస్తుతం కొనసాగుతోందన్నారు. లాభాపేక్ష లేకుండా విద్యనందిస్తున్నామని ముప్పై సంవత్సరాల పయనంలో మా పాఠశాల ద్వారా ఎంతో మంది విద్యార్థులు దేశ విదేశాల్లో అత్యున్నత స్థాయి ఉద్యోగులుగా అందించడం మా పాఠశాలకు గర్వకారణం గా ఉందన్నారు. నాడు ముగ్గురి కలయిక తో ప్రారంభించిన పాఠశాల ప్రస్తుతం మండలంలో కార్పొరేట్ పాఠశాలలు వచ్చినా విద్యార్థుల తల్లి తండ్రులు మా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో పాఠశాల కు విద్యార్థులు చెల్లించాల్సిన ఫీజు బకాయిలను ఏ మాత్రం బలవంతం చేయకుండా విద్యకే ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళుతున్న సిద్ధార్థ స్కూల్ ను మం డలంలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆదరించడం గర్వంగ భావిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ సిబ్బంది సహకారంతో ఇప్పటికే ఎన్నో మంచి ఫలితాలు అందించిన పాఠశాల భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ ఫలితాలు అందించే దిశగా పయనిస్తున్నట్లు పేర్కొన్నారు. మా విద్యార్థులు ఎంతో మంది వైద్యులు గా మారి సేవలందిస్తుండగా . సాఫ్ట్ వేర్ ఇంజనీర్ లు గా ఎంతో మంది అనేక ప్రాంతాల్లో స్థిరపడినట్లు తెలిపారు. పాఠశాల ప్రారంభించి ముప్పై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 20 వ తేదిన పాఠశాలలో నిర్వహించే యానివర్సిరీ కి కొత్త పాత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరు కావాలని కోరుతున్నాము. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు పి. నాగభూషణం,ఎన్. వెంకటేశ్, బి. కృష్ణా రెడ్డి లు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించండి

విశాలాంధ్ర – గంగాధరనెల్లూరు : గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని డిఐఓ డాక్టర్ రవిరాజు పిలుపునిచ్చారు. గంగాధరనెల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశా డే సందర్భంగా ఆశా వర్కర్ విధులు, బాధ్యతలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాల ఇమ్యూనైజేషన్ వందశాతం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంవో శ్రీనివాసరావు, డాక్టర్ దుర్గాదేవి, సిహెచ్ శ్రీనివాసులు ,సూపర్వైజర్లు ధర్మేంద్ర, శైల , పలువురు ఎంఎల్ హెచ్ వోలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గురుకులంలో 5వ తరగతి చేరడానికి దరఖాస్తులు

విశాలాంధ్ర –గంగాధరనెల్లూరు : బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి చేరడానికి అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ దమయంతి కోరారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి కులాలకు చెందిన విద్యార్థినులు ఈ యేదాది 4వ తరగతి చదువుతున్న వారు అర్హులని, వారు ఈనెల 24వతేది లోపు ఏపీజీపీ సెట్, ఏపీ సీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్ సైట్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర –పులిచెర్ల–కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయం, నాలుగు రోడ్ల కూడలిలో గురువారం అమరజీవి శ్రీరాములు జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాచపల్లి బాలాజీ ,స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ .ఎస్. రెడ్డి ప్రకాష్ ,పంచాయతీ కార్యదర్శి యుగంధర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు నందా, కార్యదర్శి మహేష్, కోశాధికారి హేమంత్ రాజ్, మువ్వల చంద్రశేఖర్ ఆర్. ఎన్ రాజన్, వినయ్ ,విజయ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కరెంటు షాక్ తో ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

... రెస్కో సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ ధర్నా

విశాలాంధ్ర - వి. కోట : మండల పరిధిలోని ముదందొడ్డి పంచాయతీ నడమంత్రం గ్రామంలో గురువారం ఉదయం విద్యుత్ షాక్ కు గురై కృష్ణప్ప (52) మృతి చెందగా బాలాజి (45) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే నడమంత్రం గ్రామ సమీపంలో ఉన్న చెరువు వద్దకు బహిర్భూమి కి వెళ్ళి బాలాజీ అనే వ్యక్తి చెరువు లో ఇరుక్కోగా కాపాడే యత్నం లో కృష్ణప్ప విద్యుత్ వైర్లు తగిలి దుర్మరణం పాలయ్యాడు. అయితే రెస్కో పరిధిలో అనేక చోట్ల విద్యుత్ లైన్లు కిందకు వేలాడుతున్నాయని దీనిని క్రమబద్ధీకరించడంలో సిబ్బంది నిర్లక్ష్యమే ప్రధాన కారణమని చనిపోయిన వ్యక్తి బంధువుల తో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున మండల కేంద్రానికి శవాన్ని తీసుకొచ్చి న్యాయం చేయాలంటూ కుప్పం - పలమనేరు జాతీయ రహదారిపై అంబేద్కర్ సర్కిల్ లో సుమారు గంట పాటు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆందోళనకారులకు నచ్చజెప్పి ధర్నా విరమింప జేసి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు

విశాలాంధ్ర - చిత్తూరు: ఉమ్మడి ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రులు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాల ఓట్ల లెక్కింపు కొనసాగుతుంది. చిత్తూరు ఆర్ వి యస్ కళాశాల నందు మూడు షిఫ్ట్ లలో ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ గురువారం ఉదయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మూడు షిఫ్ట్ ప్రకారం ఓట్లను లెక్కించనున్నారు. లెక్కించనున్నారు మొదటి షిఫ్ట్ ఉ.6 గం. ల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు.రెండవ షిఫ్ట్ మ.2 గం. నుండి రాత్రి 10 గంటల వరకు మూడవ షిఫ్ట్ రాత్రి 10 గంటల ల నుండి ఉదయం 6 గంటల వరకు కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు కొనసాగనున్నది లిఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 24,741 . ఓట్లు పోలవగా, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోలైన ఓట్లు 2,68,387రెండు స్థానాల రీ పోలింగ్ ఓట్లు 636 పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు 786 పోలయ్యాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపుకు ఆర్ కె ఎం లా కాలేజి 14 టేబుళ్ళ ద్వారా లెక్కింపు కొనసాగుతుందిపట్టభద్రుల ఓట్ల లెక్కింపు ఆర్ వి యస్ ఇంజినీరింగ్ కళాశాల డ్రాయింగ్ హాల్ నందు 40 టేబుళ్ళ ద్వారా ఓట్ల లెక్కింపు ప్రక్రియ నువ్ చేపట్టనున్నారు ఈ ప్రక్రియలో 193 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు , 551 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు 172 మంది మైక్రో అబ్జర్వర్లు మొత్తం 916 మంది సిబ్బంది . పాల్గొంటున్నారు లిఉపాధ్యాయ నియోజకవర్గ తుది ఫలితం రాత్రికి విడుదల అయ్యే అవకాశం ఉంది పట్టభద్రుల ఓట్ల లెక్కింపు లో భాగంగా గురువారం సాయంత్రం వరకు బ్యాలెట్ బాక్స్ లను ఏజెంట్ ల సమక్షం లో ఓపెన్ చేసే ప్రక్రియ కొనసాగుతుంది ఉంది లికౌంటింగ్ ప్రక్రియలో రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్, చిత్తూరు యం. హరి నారాయణన్, ఎన్నికల పరిశీలకులు కాటమనేని భాస్కర్, కోనా శశిధర్ జాయింట్ కలెక్టర్ చిత్తూరు యస్. వెంకటేశ్వర్, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతుమాధవన్, ట్రైనీ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, జిల్లా రెవిన్యూ అధికారులు చిత్తూరు ఎన్. రాజశేఖర్, తిరుపతి శ్రీనివాస రావు, నెల్లూరు వెంకట నారాయణమ్మ, ప్రకాశం ఓబులేశు ఆర్ డి ఓ లు మదనపల్లె మురళి, నెల్లూరు మలోలా, బాపట్ల రవీంద్ర, శ్రీ కాళహస్తి కె. ఎస్.రామారావు, గూడూరు కిరణ్ కుమార్, చిత్తూరు రేణుక, పలమనేరు శివయ్య, పలు సంబంధిత జిల్లాల అధికారులు కౌంటింగ్ ప్రక్రియ ను పర్యవేక్షిస్తున్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర- పులిచెర్ల–కల్లూరు:- పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో సుగుణమ్మ అన్నారు. పులిచెర్ల మండలం ఎల్లంకి వారి పల్లె రైతు భరోసా కేంద్రాన్ని గురువారం ఎంపీడీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉంచాలని అన్నారు. అనంతరం పుచ్చలవారిపల్లెలో గృహ నిర్మాణాలను పరిశీలించారు. గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు .ఎంపీడీవో వెంట కార్యదర్శులు శ్రీ బాబు, కృష్ణ కాంత్, వీఐఏ ఉదయశ్రీ తదితరులు ఉన్నారు.

వేలం పాటల ద్వారా బోయకొండకు ఆదాయం

- ఆలయ కమిటీ ఛైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ వెల్లడి

విశాలాంధ్ర - చౌడేపల్లె: రాష్ట్రంలో ప్రముఖ శక్తిక్షేత్రంగా విరాజిల్లుతున్న,కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధి గాంచిన శ్రీబోయకొండ గంగమ్మ దేవస్థానము నందు సోమవారం నిర్వహించిన బహిరంగ వేలం ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం మూడు అంశాలకు వేలం పాటల నిర్వహించామని అందులో దేవస్థానం మరియు పంచాయతీకి చెందిన టోల్ గేటు నిర్వహించుకొను హక్కులను భవాని నగర్ కు చెందిన టి.కృష్ణమూర్తి నాయుడు కుమారుడు టి.రఘుపతి నాయుడు రూ.81,20,000/-లు ం జీఎస్టీ రూ. 14,61,600 కలిపి మొత్తము రూ.95,81,600లు దక్కించుకోగా,తలనీలాలు సేకరించుకొను హక్కులను చాగలమర్రికి,గోడిగనూరుకు చెందిన కె.దేవ వెంకట నాగేంద్ర రూ41,00,000లు దక్కించుకున్నారు.అలాగే ఫోటోలు తీసుకొను హక్కులను యనాదిపాళ్యంకు చెందిన ఎన్.మల్లిఖార్జున రూ.72,000లకు హెచ్చుపాటలు పాడి దక్కించుకొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహ ణాధికారి,దిగువపల్లి పంచాయతీ సర్పంచి సోనీ,దిగువపల్లి పంచాయతీ సెక్రెటరీ వసుంధర,ఎండోమెంటు తనిఖీదారు శశికుమార్,సప్తగిరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది,చౌడేపల్లి పోలీసు సిబ్బంది,దేవస్థాన అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అమర జీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల గ్రంథాలయంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని శాఖ గ్రంథాలయ అధికారి రవీంద్రబాబు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమర నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమర జీవైన మహా పురుషుడు అని అన్నారు. మనమందరం శ్రీ పొట్టి శ్రీరాములు గారిని పూర్తిగా తీసుకొని లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు బీడీసీ నిర్వాహకులు హబీబ్ భాషా, పాఠకులు ఉన్నారు.

ఉత్కంఠంగా కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు

విశాలాంధ్ర –చిత్తూరు: ఉమ్మడి ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టబద్రులు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఉత్కంఠంగా కొనసాగుతుంది.. పట్టభద్రుల నియోజవర్గ ఓట్ల లెక్కింపును గురువారం రాత్రి ప్రారంభమైంది. ఉదయం నుంచి బ్యాలెట్ బాక్స్ లోని ఓట్లను కట్టెలు కట్టే ప్రక్రియ సాయంత్రం వరకు కొనసాగింది. తదుపరి 40 టేబుల్ ద్వారా ఈ ఓట్ల లెక్కింపు పక్రియ రాత్రి ప్రారంభమైంది. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి ఓట్లు లెక్కింపు కొనసాగుతుంది. తొలి మూడు రౌండ్లు వరకు మొదటి ప్రాధాన్యత ఓట్లల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డి ఆదిత్యలో ఉండగా, పిడిఎఫ్ అభ్యర్థి బాబు రెడ్డి రెండో స్థానంలో కొనసాగుతున్నారు. ఎన్నికల్లో గెలవాలంటే 12,371 ఓట్లు అభ్యర్థులకు రావాల్సి ఉంది. దీంతో రెండో ప్రాధాన్యత ఓట్లు కీలకం కానున్నాయి. దీంతో మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు అనంతరం గెలుపుకు స్పష్టమైన మెజార్టీ రాకపోతే తదుపరి రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించనున్నారు. ఉమ్మడి ప్రకాశం నెల్లూరు చిత్తూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గెలుపు ఎవరిని వరుస్తుందోనని అందరిలో ఉత్కంఠత నెలకొంది..

ఉపాధి కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర – గంగాధర నెల్లూరు : వేసవి కాలంలో ఉపాధి హామీ కూలీలు తగు జాగ్రత్తలు తీసుకొని పనిచేయాలని జిల్లా ఉపాధి హామీ సంచాలకులు గంగాభవాని అన్నారు గురువారం నాడు పాలసముద్రం మండలంలోని అమృత్ సరోవర్ పనులను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పుడు వేసవి కాలం కాబట్టి ఉపాధి కూలీలు పనిచేసే దగ్గర తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు అదేవిధంగా నీడ కోసం అక్కడక్కడ పాట్టలు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులకు సూచించారు అదేవిధంగా ఎప్పటికప్పుడు కొత్త పనులను గుర్తించి ఉపాధి కూలీలకు వంద రోజులు తప్పనిసరిగా పని కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విద్యావతి ఏపీవో బాల ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెన్నై జాతీయ రహదారిలోప్రతిరోజు ప్రమాదాలు

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : చెన్నై జాతీయ రహదారి నగిరి పుత్తూరు వరకు జాతీయ రహదారి మీద ఎక్కడొక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి . ఈ ప్రమాదాలు అరికట్టాలంటే వీలైనంతవరకు స్పీడ్ బ్రేకర్లు డివైడర్లు ఏర్పాటు చేస్తే బావుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.చెన్నై జాతీయ రహదారి పుత్తూరు నగరి నియోజకవర్గం నగరి నుండి పుత్తూరు ,పుత్తూరు నుండి నగరి వరకు ఈ మధ్య ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. నిన్న రామాపురం నేడు పరమేశ్వర మంగళం కే కే సి కాలేజ్ సమీపం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి .వీటిని అరికట్టలంటే డివైడర్, స్పీడ్ బ్రేకర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేస్తే కొంతవరకు ప్రమాదాలను నివారించే అవకాశం కలుగుతుంది .ఎందుకంటే పుత్తూరు నుండి తిరుపతి వరకు డివైడర్ వున్నందువలన ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అతివేగంగా వచ్చు వాహనాలు కూడా సక్రమంగా గమ్యస్థానాలకు చేరడం , ఈ మధ్యలో నగరి నుండి పుత్తూరు ,పుత్తూరు నుండి నగరి రోజు వారి రోజు లేదా రోజు మార్చి రోజు ప్రతినిత్యం ప్రమాదాలకు జరుగుటకు కారణం డివైడర్ లేనందువలన కారణం , దీనిని నివారించాలంటే ప్రభుత్వం ,హైవే డిపార్ట్మెంట్ వాళ్ళు తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నా రూ. అదేవిధంగా బిటిరోడ్ (తారు రోడ్) వేసారు ,ఆ బిటిరోడ్ కూడా సెంటర్ మార్కింగ్ లైన్ , వైట్ లైన్ మార్కింగ్ ఆలస్యంగా ఇప్పుడు పరమేశ్వరి మంగళం దగ్గర జరుగు తున్నట్టు ఒక సమాచారం, అదేవిధంగా తారు రోడ్లకు ఇరువైపులా ఒక్క మీటర్ స్థాయిలో టూవీలర్ మార్కింగ్ లైన్ ఆలస్యంగా వేస్తున్నం దున ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి,దీనిని దృష్టిలో ఉంచుకొని వీలైనంత తొందరగా సెంటర్ లైన్ మార్కింగ్ ,టూవీలర్ లైన్ మార్కిం గ్ , వేయ్యాలని ప్రభుత్వాని , హైవే డిపార్ట్మెంట్ వాళ్ళని కోరుతున్నా రూ , అదే సమయంలో తారు రోడ్ నుండి ఇరువైపులా రోడ్ అం చున గ్రావేల్ వేయ్యాలి , ఇలా చేయడం వల్ల చిన్న వాహనాలు, ఆటోలు , టూవీలర్ ఇవ్వనియు కూడా వేళ్ళెందుకు అవకాశం ఉంటు ంది దీని దృష్టిలో ఉంచుకొని జాతీయ రహదారి సిబ్బంది వేంటనే ఎత్తు ,పల్లలు , ఉన్నటువంటి వాటికి గ్రావేల్ ,నీళ్లు చల్లి ,చదును చేసి ఎత్తు ,పల్లలు లేకుండా చేయ్యాలి. ప్రతిరోజు జరుగుతున్న ప్రమాదాలను వీలైనంతవరకు అరికట్టాలని అధికారులు, ప్రభుత్వం వేంటనే తగిన చర్యలు తీసుకోవాలసిందిగా కోరుతున్నారు. ముఖ్యంగా పుత్తూరు నుండి తమిళనాడు సరిహద్దు తడుకుపేట వరకు వేంటనే యుద్ధప్రాతి పదికెన డివైడర్ ఏర్పాటు చేయాలని ,నేషనల్ హైవే అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు

అకాల రాళ్ళ వర్షానికి రాలిపోయిన మామిడి పిందెలు

పలమనేరు – విశాలాంధ్ర : రూరల్ మండలంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం కురిసిన అకాల వడగళ్ళ వర్షానికి మామిడి తోటల్లో పిందె దశలో ఉన్న మామిడి పిందెలు నూటికి 40 శాతం నేలరాలిపోయాయి. మామూలుగా అకాల వడగండ్ల వర్షాలు మే జూన్ నెలలో కురిసే వర్షాలకు ఈ సీజన్లో కాసే మామిడి వరి రాగి తదితర పంటలు పూర్తిగా నష్టపోతుం టారు. మార్చి నెల లో కూడా ఇలాంటి వడగండ్ల వర్షాల వలన మామిడి తో పాటు ఇతర పంటలు కూడా దెబ్బతింటున్నాయని సమీప రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో కూడా అనేకసార్లు అకాల వర్షాలతో పూర్తిగా నష్టపోయిన మామిడితో పాటు అనేకరరకాల పండ్ల తోటల యజమాన రైతులకు ప్రభుత్వం ఇంతవరకూ ఒక నయాపైసా కూడా పరిహారం లేదు.పండ్ల తోట లకు లక్షలాది రూపాయలు అప్పులు చేసి వాటిమీద నమ్ముకుని జీవిస్తున్న రైతులు తోటలు లీజుకు తీసుకున్న వ్యాపారులు ఎంతోమంది నష్టపోయి అప్పులపాలై ఇప్పటికీ కోలుకోలేని పరిస్థితులలో ఉన్నారు.

విద్యార్థుల ప్రతిభకు పురస్కారం

పలమనేరు - విశాలాంధ్ర : రోజుకో రూపాయి పొదుపు ద్వారా వచ్చిన డబ్బుతో సేవా కార్యక్రమాలతో పాటుచదువులో ఉన్నతంగా రాణిస్తున్న విద్యార్థులకు గురువారం సన్మానం చేయడం జరిగిందనారు.అనంతరం పలమనేరు పట్టణంలో వినూత్నంగా రోజుకో రూపాయి పొదుపు ద్వారా వచ్చినడబ్బుతో శ్రీ వాసవి ఆర్యవైశ్య వాట్సాప్ గ్రూప్ ద్వారా బజారు వీధిలోని పరిపాటి కళ్యాణ మండపం నందు వైశ్య విద్యార్థులకు చదువులో అటు స్పోర్ట్స్ లోఉన్నతంగా రాణించిన విద్యార్థులకు అత్యంత వైభవంగా ఘనంగా సన్మానం చేయడం జరిగిందనారు.ఈ సన్మాన కార్యక్రమంలో విద్యార్థులు చదువులో తమ అనుభవాలను తాము ఏ విధంగా చదివింది కూలంకషంగా వివరించారు.మెడిసిన్లో మెరిట్ సాధించి న ఎం బి బి ఎస్ ఎస్ వి మెడికల్ కాలేజ్ తిరుపతి నందు మూడో సంవత్సరం చదువుతున్న లహరి (దివ్య) బీటెక్ మొదటి సంవత్సరంలో 95 శాతం సాధించిన కందూరు నిహారిక బీటెక్ డేటాసైన్స్ థర్డ్ ఇయర్ లో 92 శాతం సాధించిన సాయి పూజిత డిప్లమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ లో 95 శాతం సాధించిన సాయి కీర్తన స్పోర్ట్స్ కోటాలో ఉన్నతంగా రాణించిన లిఖిత్ సాయి లను సన్మానించడం జరిగిందనారు. రోజుకో రూపాయి పొదుపు ద్వారా వచ్చిన మొత్తంతో ఈ విధంగా చదువును ప్రోత్సహించే సేవా కార్యక్రమాలు చేయడం పట్ల పలువురు పట్టణ ప్రముఖులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

జి.ఓ. నెంబర్ 27 పట్ల క్వాలిఫైడ్ టీచర్‌ల హర్షం

శుభాకాంక్షలు తెలిపిన పలు సంఘాలు

పలమనేరు – విశాలాంధ్ర: గత 24 సంవత్సరాలనుండి పెండింగ్ లో వున్న 1998 క్వాలిఫైడ్ టీచర్ ల సమస్యను పరిష్కరించడం తో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జి.ఓ. నెంబర్ 27 ను విడుదల చేయడం పట్ల క్వాలిఫైడ్ టీచర్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ సేవా కేంద్రం కార్యాలయం వద్ద గురువారం సమావేశమై జి. ఓ. నెంబర్ 27ను ఆవిష్కరించారు. ఈ ప్రత్యేక సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎన్. సోమచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... గత 24 సంవత్సరాలనుండి పెండింగ్ లో వున్న 1998 డియస్సీ సమస్య అలాగే వుండిపోయిందన్నారు.అనేక ముఖ్యమంత్రులు మారినప్పటికీ వీరి సమస్య పరిష్కరింపబడలేదన్నారు. అయితే నేటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పాధయాత్ర చేసినప్పుడు క్వాలిఫైడ్ లకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం జి.ఓ.జారీ చేయడం అభినందనీయమన్నారు. ఇందుకు సహకారం అందించిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణ రెడ్డి, ఎమ్మెల్సీలు కల్పలతా రెడ్డి,డొక్కా మాణిక్యవరప్రసాద్, వైఎస్ఆర్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాలి రెడ్డి ఏపి ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు కాకర్ల వెంకటరామి రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ, సంభందించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్వాలి ఫైడ్ లకు ప్రభుత్వం ఉద్యోగు లు కల్పించడం పట్ల జిల్లా వక్ బోర్డ్ కార్యదర్శి మోహియుద్దీన్, జిల్లా బీసీ ఫెడరేషన్ కార్యదర్శి టి. కె. షణ్ముగంలు కూడా ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ క్వాలిఫైడ్ లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఎ.ఆర్. కుమార్, పట్టాభిరామ్,సూర్య ప్రకాష్, ప్రతాప్, వెంకటముని, నాగరాజు, సుశీల,విశాలాక్షి, రోషన్ అలీ ఖాన్, షాదాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ లో పేద ప్రజలకు అన్నదానం

పలమనేరు - విశాలాంధ్ర: స్థానిక పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద గత 47 రోజులుగా మాజీ మంత్రి వర్యులు అమరనాథ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ద్వారా పేద ప్రజల ఆకలి తీరుస్తునారు. గురువారం అన్న క్యాంటీన్ దాతలు సాయి బాలా జీ ఎలక్ట్రికల్స్ పలమనేరువారిసౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గంగమ్మ గుడి చైర్మన్ మురళి, పర్వీన్,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో ప్రాజెక్టులకు కేటాయింపులు శూన్యం

- సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి

విశాలాంధ్ర – తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ప్రాజెక్టులకు కేటాయింపులు చేయలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి పేర్కొన్నారు. జగన్ ఇచ్చిన హామీలను అమలు చేసే అవకాశం లేదు అన్నారు. నవ రత్నాలు పూర్తి చేసే పరిస్థితి లేదన్నారు. ఉద్యోగాలు భర్తీ వూసే లేదన్నారు. నవరత్నాలలో ఇచ్చిన హామీలో భాగంగా రైతులందరికీ ఉచితంగా వ్యవసాయ బోర్లు వేయిస్తానని చెప్పి నేడు ఒక రైతు కూడా వేసిన పాపాన పోలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి గురించి బడ్జెట్లో ప్రస్తావన చేయలేదన్నారు. వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దీనిని అదుపు చేసే పరిస్థితిలో ముఖ్యమంత్రి లేదన్నారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే ప్రస్తావన తీసుకురాలేదని చెప్పారు. ఉద్యోగులకు సక్రమంగా జీతాలు కూడా ఇవ్వలేని వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి తప్ప మరొకటి కాదని విమర్శించారు.

అమ్మవారిని దర్శించిన సినీ దర్శకుడు సంగీతం శ్రీనివాసరావు

విశాలాంధ్ర – సూళ్లూరుపేట : విచిత్ర సోదరులు,ఆదిత్య 369 , పుష్పక విమానం వంటి ఎన్నో ప్రముఖ సిని మాలకు దర్శకత్వం వహించిన ప్రముఖ సినీ డైరెక్టర్ సంగీతం శ్రీనివాసరావు అమ్మణ్ణిని దర్శించుకు న్నారు, గురువారం సింగీతం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి చెంగాళమ్మ పరమేశ్వరి జరిగే నిత్య అభిషేక వేడుకల్లో పాల్గొన్నారు, అమ్మణ్ణికి అలంకారం చేసిన అనంతరం చెంగాళమ్మను దర్శించి పూజలు చేశారు, ఈ సందర్భముగా ఆయన అభిమానులు డాక్టర్ సాయిరాం, ఉస్మాన్ బాషా భాస్కర్ బాబు,డాక్టర్ పరుచూరి సుబ్రహ్మణ్యం, సుధాకర్ ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు, సింగీతం శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడుతూ తానూ సూళ్లూరుపేట లో టీచర్ గా పని చేసిన నాటి నుండి ఈ ఊరితో ఇప్పటికి విడరని బంధం ఉందని, తన ఆరాధ్య దైవం ఐన అమ్మణ్ణిని తరచూ దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు.

చిరస్మరణీయులు పొట్టి శ్రీరాములు

శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ :- ఈరోజు జాతి చిరస్మరణీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పలు పాఠశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి గురువారం పూలమాలవేసి పుష్పాంజలు ఘటించారు. తెలుగు భాష మాట్లాడే ప్రజలందరికీ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం అవసరమని గుర్తించి రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్షతో ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చిరస్మరణీయులని కల్లి వెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా మండలంలోని పాఠశాలలో ప్రార్థనా సమావేశలో ఉపాధ్యాయులు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గురించి వివరించారు ,ఈ సమావేశంలో ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, సురేష్ బాబు, ఒబ్బుదేవి ప్రసాద్, నాదెండ్ల మురళి, జయసుధ,రామక్క, దేవేంద్ర, దాసు విద్యార్థులు పాల్గొన్నారు.

కనుపూరు జాతర ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర – దొరవారిసత్రం: చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో వెలసివున్న ముత్యాలమ్మ జాతర మహోత్సవం కు తరలిపోతున్న ప్రయాణికులకు గురువారం నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో హేము ట్రావెల్స్ అధినేత హేమంత్ 500 మజ్జిగ ప్యాకెట్లను పంచిపెట్టారు. ఈ సందర్భ ంగా పలువురు ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది హేమంత్ ను అభినం ది ంచి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయనను కోరారు. ఈకార్యక్రమంలో సురేష్, మధు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 6న తిరుమలలో తుంబురుతీర్థముక్కోటి

విశాలాంధ్ర – తిరుపతి : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి ఏడున్నర మైళ్ల దూరంలో వెలసివున్న శ్రీతుంబురుతీర్థముక్కోటి ఉత్సవం ఏప్రిల్ 6న జరుగనుంది. పురాణప్రాశస్త్యం ప్రకారం తిరుమలలోని శేషగిరులలో 3 కోట్ల 50 లక్షల పుణ్యతీర్థాలు ఉన్నాయని ప్రతీతి. ఈతీర్థాలలో ధర్మ, జ్ఞాన, భక్తి, వైరాగ్య, ముక్తిప్రదాలు కలిగించేవి 7 తీర్థాలు. అవి స్వామివారి పుష్కరిణి, కుమారధార, తుంబురు, రామకృష్ణ, ఆకాశగంగ, పాపవినాశనం మరియు పాండవ తీర్థాలు. ఈ తీర్థాలలో ఆయా పుణ్యఘడియల్లో స్నానమాచరిస్తే సర్వపాపాలు తొలగి ముక్తి సమకూరుతుందని పురాణ వైశిష్ట్యం.ఫాల్గుణ మాసంలో ఉత్తరఫల్గుణీ నక్షత్రంతో కూడిన పౌర్ణమినాడు తుంబురుతీర్థముక్కోటి నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినానతీర్థస్నానమాచరించి, దానధర్మాలు చేసి స్వామివారిని భక్తులు దర్శించుకుంటారు. ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించేతుంబురుతీర్థముక్కోటిని దర్శించి, స్నానమాచరించడం ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. ఈ ముక్కోటిలో టిటిడి అధికారులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.

వృద్ధులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర – గూడూరు : పట్టణంలోని డీఎస్ఆర్ కమ్యూనిటీ హాలు ఆవరణంలో ఉన్న ఆడిటోరియంలో గురువారం వైజేపీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. నిరాశ్రయులైన వృద్ధ మహిళలకు డాక్టర్ సీఆర్. రెడ్డి దాతృత్వంతో నిత్యావసర వస్తువులు క్లబ్ ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో క్లబ్ అధ్యక్షుడు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమం చేపట్టి ఎనిమిది సంవత్సరాలు పూర్తయ్యిందన్నారు. వైజేపీ లయన్స్ క్లబ్ శాశ్వత ప్రాజెక్టుగా ప్రతినెలా పేదలకు సరకులు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.వి రావు, మనోజ్, పీవీ.రావు,వెంకటరామిరెడ్డి,పిట్టువెంకటేశ్వరరావు,తదితరులుపాల్గొన్నారు.

అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్ర పటానికి ఘన నివాళి అర్పించిన కలెక్టర్

విశాలాంధ్ర – తిరుపతి : అమర జీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగ మూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు మహనీయుడు అని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి అన్నారు.గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జే సి డికే బాలాజీ తో కలిసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడని ఆయన త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం 1956 నవంబర్1 న ఏర్పడిందని అన్నారు. పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడని, తర్వాత మళ్ళీ 1941-42 సంవత్సర కాలంలో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడని అన్నారు. ఆంధ్రులకు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవారని, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. ఈ మహనీయుని జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించిందని, నెల్లూరు జిల్లా పేరును 2008లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మార్చారని, అమరజీవి పొట్టి శ్రీరాములు గౌరవార్థం తపాల శాఖ వారు 2000 మార్చి 16 లో ఒక ప్రత్యేక తపాల బిళ్ళను విడుదల చేసారని, మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాల ద్వారా వారి జీవిత విశేషాల నుండి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో దేశ భక్తితో మెలగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ మరియు సాధికార ఇన్చార్జి అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య, కలెక్టరేట్ ఏవో జయరాములు వివిధ శాఖల సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

జాతరలో గంగమిట్ట మీద పోలేరమ్మ

విశాలాంధ్ర-చిల్లకూరు: ముత్యాలమ్మ జాతర లో గురువారం గంగమిట్ట మీద కొలువు తీరిన పోలేరమ్మ అసంఖ్యాకంగా వచ్చిన భక్తులకు దర్శనమిచ్చారు. ముత్యాలమ్మ ఆలయంలోకి భక్తులు కిట కిటలాడుతూ పోటెత్తారు. ఆలయ ఇవొ కే. నవీన్ కుమార్ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ సూర్య నారాయణ రెడ్డి తథ సిబ్బంది తో కలసి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ ఇవో నవీన్ కుమార్ ముత్యాలమ్మ జాతర ను విజయవంతం చేశారు.

బల్లవోలు క్రిష్ణారెడ్డి ఇంటికి యంయల్‌సి బల్లి కల్యాణ్

విశాలాంధ్ర-చిల్లకూరు: జాతర సందర్భంగా యఃయల్ సి బల్లి కల్యాణ్ గురువారం బల్లవోలు లోని దువ్వూరు క్రిష్ణారెడ్డి ఇంటికి తమ సతీమణి శ్వేత సమేతంగా వచ్చి ఆతిధ్యం స్వీకరించారు. కల్యాణ్ మాట్లాడుతూ తమ తండ్రి దివంగత దుర్గా ప్రసాద్ రావు ముత్యాలమ్మ జాతర కు ప్రతి సంవత్సరం వచ్చే వారని ఆయన వారసుడి గా ఒ ఆనవాయితీని పాటిస్తూ వస్తునట్టు తెలిపారు. కల్యాణ్ కు బల్లవోలు సచివాలయం కన్వీనర్ చెరుకూరి పద్మజ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు వినయ్ రెడ్డి, వేమారెడ్డి కుమార్ స్వామి రెడ్డి, పెజ్జాయి ప్రవీణ్ రెడ్డి, కడివేడు మనోజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జాతరలో అన్నదానం

విశాలాంధ్ర-చిల్లకూరు: ముత్యాలమ్మ జాతరలో చెన్నై నగరానికి చెందిన మూర్తి వీర రాఘవులు శెట్టి ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు మల్లాపు శ్రీ ధర్ , సర్వేపల్లి సతీష్ కుమార్, ఇ. మదుసూదన్ , సింహాద్రి మనోహర్, మూర్తి నరేంద్రనాద్ , మల్లాపు రమేష్ కుమార్, అంజిమేటి అశోక్ కుమార్ మరియు కర్లపూడి నరేంద్రన్ లు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర-చిల్లకూరు: చింతవరం పిహెచ్సి వైద్యాధికారులు పావని , పాల్ జాన్సన్ సారధ్యంలో వైద్య సిబ్బంది, జాతర లో అవసరమైన భక్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందచేయడం జరిగింది.

సింహపురి రెడ్డి సేవాసంఘం సేవాకార్యక్రమం

విశాలాంధ్ర-చిల్లకూరు: శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మూడు రోజులు చిల్లకూరు కొత్తపల్లి సనత్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మంచినీటి పొట్లాలు మరియు మజ్జిగలను దాతల సహకారం తో పంపిణీ చేసారు. దాతలు దనంజయ రెడ్డి, క్రిష్ణారెడ్డి , భాస్కర్ రెడ్డి, హరనాథ్ రెడ్డి మరియు మండి శ్రీనివాసులు రెడ్డి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మదు రెడ్డి, పివికే రెడ్డి, సిద్దా రెడ్డి మరియు ప్రజేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు 123వ జయంతి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : పొట్టి శ్రీరాములు 123 వ జయంతిని శ్రీ కాళహస్తీశ్వర ఆర్య వాసవీ నిత్య అన్న సత్రం ట్రస్ట్ సన్నిధి వీధి నందు గురువారం ఘనంగా జరుపుకున్నారు. పొట్టి శ్రీరాములు 123 వ జయంతిని పురస్కరించుకొని శ్రీకాళహస్తిలోని ఆర్యవైశ్యులందరూ సమావేశమై శ్రీ కాళహస్తీశ్వర ఆర్య వాసవీ నిత్య అన్న సత్రం ట్రస్ట్ సన్నిధి వీధి నందు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించినారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు అమరజీవి. మహా పురుషుడు, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడయ్యాడన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వి.జె చంద్రయ్య శెట్టి, పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐతా మురళీకృష్ణ, ఎం.జె స్వరూప్, చీదేళ్ల లోకేశ్వరరావు, కొండా సతీష్, విజనపల్లి చంద్రశేఖర్, పి. తులసి కృష్ణ,ఎస్.వి.. వెంకట రత్నం, ముచేలి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు ప్రత్యేక అభినందనలు

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి : జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ప్రతిభకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు పలువురు. భారత రాజధాని ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటరులో బుధవారం అత్యంత వైభవంగా జరిగిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకల్లో యల్లంపాటి కోటేశ్వరబాబు, కలవగుంట భరత్ రెడ్డిని ప్రత్యేకంగా సన్మానం చేశారు. వీరిద్దరూ ఎన్ సీఆర్ సీలో బాధ్యతలు తీసుకున్న అనతి కాలంలోనే వినియోగదారులు తరపున 43 కేసులు నమోదు చేయించడంతో పాటు... వీరు చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకల్లో అతిరథ మహారథుల మధ్య సన్మానం చేశి జ్ఞాపికను ప్రశంస పత్రాన్ని అందజేశారు. కోటేశ్వరబాబు, భరత్ రెడ్డి ప్రతిభను... అంకితభావాన్ని గుర్తించి సన్మానం చేసి జ్ఞాపిక అందచేస్తున్నట్లు నిర్వాహకులు సభాముఖంగా తెలియచేశారు. వీరిద్దరూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారందరూ ఆకాంక్షించారు. శ్రీకాళహస్తి ఖ్యాతిని దేశ స్థాయిలో చాటి చెప్పిన కోటేశ్వరబాబు, కలవగుంట భరత్ రెడ్డి ప్రతిభను, కృషిని, అంకిత భావాన్ని అభినందిద్దాం. వినియోగదారులకు నిస్వార్థంగా సేవలు చేస్తున్న వీరు ఇరువురిని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

విశాలాంధ్ర- నాయుడుపేట: నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల నందు గురువారం అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూధన వర్మ పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమా ల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీరాములు తెలుగు జాతికి, తెలుగు ప్రజలకు ఒకరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించి చేసిన పోరాటాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని శ్రీరాములు త్యాగ నిరతి ని స్మరించుకున్నారు.

మసీదు స్థలాలు పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర – వెంకటగిరి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు,,, స్టేట్ బోర్డ్ చైర్ పర్సన్ శ్రీ ఖాదర్ భాష వారి ఆదేశాల నుసా రం ,,, వెంకటగిరి నియోజకవర్గంలోని,,, వెంకటగిరి టౌన్ యందు ఉన్న,, జామియా మసీద్ హిదయతుల్ ఇస్లాం కమిటీ,,, ఆధ్వర్యంలో ఉన్న,, పీర్ల చావిడి స్థలమును,,, స్టేట్ ఎథిక్ కమిటీ ఆలీ ఆధ్వర్యంలో,, పరిశీలించిన కమిటీ సభ్యుల కు ,, సాదరంగా ఆహ్వానించిన, తిరుపతి జిల్లా బోర్డ్ కమిటీ డైరెక్టర్ శ్రీ పఠాన్ తాజుద్దీన్ ఖాన్, మరియు పెద్ద మసీద్ కమిటీ సభ్యులు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

సిపాయి గారూ...! ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోండి

-వన్నెకుల క్షత్రియ నేతల హితవు

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి : రష్ ఆస్పత్రి అధినేత, శాసనమండలి సభ్యులు డాక్టర్ సిపాయి సుబ్ర హ్మణ్యం మాట్లాడే ముందు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని వన్నెకుల క్షత్రియ నేతలు మిన్నల రవి, చిన్నారెడ్డి హితవు పలికారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో గురువారం వారు మీడియాతో మాట్లాడారు. ఎవరో చెప్పిన మాటలు విని గౌరవప్రదమైన స్థానంలో ఉన్న డాక్టర్ సిపా యి సుబ్రహ్మణ్యం వాస్తవాలు తెలుసుకోకుండా టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గురించి విమర్శించడం భావ్యం కాదన్నారు. డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అంటే తమకెంతో గౌరవం అన్నారు. అలాంటి వ్యక్తి చెప్పుడు మాటలు విని మాట్లాడటం మంచిది కాదన్నారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబం ఎలాంటిదో తమకంటే సిపాయి సుబ్రహ్మణ్యంకే ఎక్కువ తెలుసన్నారు. దామోదరం అనే వ్యక్తి మాటలు విని డాక్టర్ సిపాయి ఇలా విమర్శలు చేయడం తగదని వారు హితవు పలికారు. కొంతమంది నేతలు కులం అడ్డం పెట్టుకుని నీచపు రాజకీయాలకు ఒడిగడుతున్నారని వారు విమర్శించారు. ఇలా చేయడం దారుణమన్నారు. ఈ విమర్శపై వన్నెకుల క్షత్రియులు ఎవరైనా బాధపడి ఉంటే తమను క్షమించాలని కోరారు.. దామోదరం అనే వ్యక్తి ఎలాంటి వాడో అందరికీ తెలుసన్నారు. దామోదరం పొద్దుతిరుగుడు పువ్వులాంటి వ్యక్తి అని... అధికారం ఎక్కడ ఉంటే అక్కడ వెళతారన్నారు. అలాంటి వ్యక్తి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని విమర్శించడం ఏమిటని వారు ఆక్షేపించారు. దామోదరం తెలుగుదేశం హయాంలో ఎంతో లబ్ది పొందారనన్నారు. అలాంటి వ్యక్తి నేడు వైసీపీ వైపు చేరి టీడీపీని విమర్శించడం హాస్యాస్పదమన్నారు. వైసీపీ అధి, కారంలోకి వచ్చినప్పటి నుంచి వన్నెకుల క్షత్రియులపై దాడులు పెరిగి పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ వారు వన్నెకుల క్షత్రియులపై దాడులు చేయడమే కాకుండా తమపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని వారు చెప్పారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏ నాయకుడు ఎలాంటి వారో వన్నెకుల క్షత్రియులు గుర్తించి...మంచి వారికి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. తమ స్వార్థ రాజకీయాల కోసం కులం తాకట్టు పెట్టే వారిని నమ్మవద్దని వారు కోరారు. ఈ సమావేశంలో పోలురు శ్రీనివాసులు రెడ్డి, ఎం ఎస్ రెడ్డి,మంగ రెడ్డి,బయ్యా రెడ్డి,%ారా%. సుబ్బా రెడ్డి,%ు%. సుబ్రహ్మణ్యం రెడ్డి,మురళి,కొలంగుంట మణి, గుణ శేఖర్,మణికంత, మహేష్ రెడ్డి,వన్నెకుల క్షత్రియ నేతలు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న 24కేజీలు గంజాయి పట్టివేత

విశాలాంధ్ర – రేణిగుంట : అక్రమంగా కారులో గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను డీఎస్పీ రామచంద్ర ఆధ్వర్యంలో సీఐ సుబ్బా రెడ్డి 24కేజీలు గంజాయిని అదుపులోకి తీసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన సమాచారం మేరకు బుధవారం వాహనాలు తనిఖీ చేసే నేపథ్యంలో టి.ఎస్. 02 బి.డి. 0538 నెంబర్ గల ఒక కారుని రమణ విలాస్ సర్కిల్ వైపు నుండి స్పీడ్గా వస్తు కొంత దూరంలో పోలీసులను చూసి కారును ఆపి అందులో ఉన్న వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారని తెలిపారు. వారిలో ఒక వ్యక్తిని రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీ ఏఎన్ఆర్ కాలనీకి చెందిన కుమార్ అనే వ్యక్తిని పట్టుకున్నామని తెలిపారు. కారుని తనిఖీ చేయగా 19 కేజీలను స్వాధీనపరచుకున్నామన్నారు. కుమార్ ను విచారించగా అతను ఇచ్చిన సమాచారం ప్రకారం అదే రోజు ఆరు గంటలకు అంకమ్మ నాయుడు మిట్ట గ్రామం వద్దకు వెళ్లగా పురుషోత్తమన్, మణికంతం రాజు, పెరుమాళ్ శివ , పెరుమాళ్ కన్నన్ నలుగురు వద్ద నుండి సుమారు నాలుగు కేజీల గంజాయిని స్వాధీనపరుచుకున్నామన్నారు. వారందరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మొత్తం 24 కేజీల గంజాయిని స్వాధీనం చేసామని, గంజాయి విలువ సుమారు 75 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించామని డీఎస్పీ రామచంద్ర, సీఐ సుబ్బారెడ్డి తెలిపారు.ఓటేరు చెందిన వంశీ గంజాయి స్మగ్లర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అక్రమంగా గంజాయిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎవరైనా గంజాయిని తరిలిస్తుంటే 100 కి డయల్ చేసి సమాచారం అందించాలని డి.ఎస్.పి రామచంద్ర తెలిపారు.

జాతీయ ఫిజియోథెరఫి కాన్ఫరెన్స్ నందు స్విమ్స్ ఫిజియోథెరఫి విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర – తిరుపతి : వేంకటేశ్వర వైద్య విజ్ఞాన స సంస్థ (స్విమ్స్) అనుబంధంగా నిర్వహింపబడుతున్న కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి విద్యార్థులకు మహారాష్ట్ర లోని దా ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి మూడు రోజుల పాటు (24.02.2023 నుండి 26. 02. 200238) వరకు జరిగిన జాతీయ కాన్ఫరెన్స్ సందర్భంగా బహుమతులు వచ్చినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజే శారు.కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి ప్రిన్సిపల్ డా! కె.మాధవి అనే అంశంపై విద్యార్థిని, విద్యార్థులకు అతిథి ఉపన్యాసం ఇవ్వడం జరిగి ంది.ఈ నేషనల్ కాన్ఫరెన్స్‌కు 7వ సెమిస్టర్ విద్యార్థిని, విద్యార్థులతో పాటు కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి ప్రిన్సిపల్ డా. కె.మాధవి మరియు అధ్యాపకులు డా. శ్రీకుమారి దా.యు. శివకుమార్, డా. ఎ. శ్రీకాంత్ గ్గ హాజరయ్యారు.వీరితో పాటు 84 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని శాస్త్రీయ పోస్టర్ ప్రదర్శనలో జాతీయ స్థాయి తృతీయ బహుమతి, వాలీబాల్ క్రీడలో జాతీయస్థాయే ద్వితీయ బహుమతి, ఈ కాన్ఫరెన్స్‌లో భరతనాట్య ప్రదర్శనకు ప్రత్యేక గౌరవం లభించిందని విద్యార్థులను స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. బి.వెంగమ్మ అలినందించారు.అదే విధంగా మూడు రోజుల పాటు రాజమండ్రి జి.ఎస్.ఎల్ ఫిజియోథెరఫి ఇన్‌స్టిట్యూట్ మూడురోజుల పాటు (09.03.28 నుండి 11.08.23) వరకు నిర్వహించిన 7వ జాతీయ ఫిజియోథెరఫి కాన్ఫరెన్స్‌కు 90 మంది విద్యార్థులతో పాటు కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి ప్రిన్సిపల్ డా! కె.మాధవి గారు మరియు అధ్యాపకులు డా.ఎం. సురేష్ కుమార్ , డా! ఎస్.కవిత, డా! గోవిందానాయక్ పాల్గొ న్నారు.కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి ప్రిన్సిపల్ డా! కె.మాధవి ఫిజియోథెరఫి ప్రాముఖ్యతను విద్యార్థిని,విద్యార్థులకు అతిథి ఉపన్యాసం ఇవ్వడం జరిగింది.ఇందులో ఉత్తమ సహకారం అవార్డును డా! ఎం. సురేష్ కుమార్ కైవశం చేసుకొన్నారు. క్రికెట్, వాలీబాల్, క్విజ్‌లలో మొదటి బహుమతులు, క్యారమ్స్‌లో ద్వితీయ బహుమతి, పోస్టర్ ప్రజంటేషన్‌లో 5 బహుమతులు, డ్యాన్స్-2, సింగింగ్-1, బ్యాట్మెంటన్-8, టెన్నిస్ మరియు ఫ్యాషన్ షో లలో బహుమతులు లభించినందున మరోసారి స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా! వి. వెంగమ్మ అభినందించారు.మహారాష్ట్ర, రాజమండ్రిలలో జరిగిన జాతీయ ఫిజియోథెరఫి కాన్ఫరెన్స్ బహుమతులు సాధించిన విద్యార్థులను స్విమ్స్ డీన్ డా.అల్లాడి మోహన్, వివిధ విభాగాధిపతులు, తదితరులు అభినందించారు.

ఆకాశం మేఘామృతం

విశాలాంధ్ర – గూడూరు : బంగాళాఖాతంలో అల్పపీడనం దృష్ట్యా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. గురువారం ఆకాశం మేఘామృతమైంది. మేఘాలు దట్టంగా అలుముకుని వర్షం పడే సూచనలు కనిపించాయి. గత కొంతకాలంగా 40డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుండడంతో వేడి తీవ్రతకు ప్రజలు అల్లాడిపోయారు. గురువారం మేఘాలు కమ్ముకోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అయితే కాసపటికే మేఘాలు తొలగిపోయాయి.